# రేషన్ కార్డు ఆత్మగౌరవ పత్రం



3 లో



# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 02.08.2025 | 24 క్యారెట్లు 9,982.00 | కిలో వెండి 1,23,000 | 31 °C | సంపుటి:3 | సంచిక:215

www.vishalabharati.com

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తాజాగా జర్నలిస్టులపైన సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్లో ఓ దినపత్రిక పదవ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం మారుతున్న జర్నలిజం పోకడల పైన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో జర్నలిస్టులకు అన్ని రంగాల పైన పట్టు ఉండేదని, ప్రస్తుత మీడియాలో వింత పోకడలు వచ్చాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

2 లో

# ఓనమాలు రానోళ్లు జర్నలిస్టులు అవుతుండ్రు

## సీఎం రేవంత్ రెడ్డి తాజాగా జర్నలిస్టులపైన సంచలన వ్యాఖ్యలు

- హైదరాబాద్లో ఓ దినపత్రిక పదవ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు
- ప్రస్తుతం మారుతున్న జర్నలిజం పోకడల పైన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు
- గతంలో జర్నలిస్టులకు అన్ని రంగాల పైన పట్టు ఉండేదన్నారు
- ప్రస్తుత మీడియాలో వింత పోకడలు వచ్చాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు
- తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాజకీయ పత్రికలు కొన్ని పని చేస్తున్నాయి

**జర్నలిస్టు అనే పదానికి అర్థం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు**




# రూ.1,000 కోట్ల పైగా అవినీతి

- బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంలో భారీ ఎత్తున అవినీతి
- కుంభకోణంలో ఏకంగా రూ. వెయ్యి కోట్లకు పైగా అక్రమాలు
- తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీ జి. కల్యాణ్ కుమార్ ఇంట్లో సోదాలు
- 200కు పైగా బ్యాంకు ఖాతాలకు చెందిన పాస్ బుక్‌లు, చెక్ బుక్‌లు, డెబిట్ కార్డులు స్వాధీనం
- 31 మొబైల్ ఫోన్లు, 20 సిమ్ కార్డులను కూడా స్వాధీనం చేసుకున్నారు
- కాగ్ ఆడిట్‌లో పథకం అమలులో అనేక అవకతవకలు వెల్లడయ్యాయి


విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంలో భారీ ఎత్తున అవినీతి జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ కుంభకోణంలో ఏకంగా రూ. వెయ్యి కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సంచలన ప్రకటన

మిగతా 2 లో

# డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి ముహూర్తం ఖరారు

- తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికీ శుభవార్త
- డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీని శ్రావణ మాసంలో ప్రారంభిస్తామనిమంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు
- సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనారు
- అర్హులైన ప్రతి కుటుంబానికీ సొంతింటి కలను నెరవేర్చే దిశగా అడుగులు
- ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ
- కంటోన్మెంట్ నియోజకవర్గంలోనే 1,150 కొత్త రేషన్ కార్డులు

2 లో





విశాలభారతి, స్టేట్ బ్యూరో: ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ వరుస షాకులిస్తుంది. కొన్ని రోజుల క్రితమే బస్ పాస్ ఛార్జీలను పెంచింది. వీటిని 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచుతూ నిర్ణయం తీసుకుని సామాన్యుల జేబుకు చిల్లు పెట్టింది. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో బస్ పాస్ కోసం సామాన్యులు సుమారు 2 వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది.

# ఆర్టీసీ ప్రయాణికులకు వరుస షాక్‌లు

- ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ వరుస షాకులిస్తుంది
- కొన్ని రోజుల క్రితమే బస్ పాస్ ఛార్జీలను పెంచింది
- వీటిని 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది
- పాస్ ధరలను సైతం పెంచుతూ నిర్ణయం తీసుకుని సామాన్యుల జేబుకు చిల్లు
- బస్ పాస్ కోసం సామాన్యులు సుమారు 2 వేల రూపాయల వరకు ఖర్చు
- ఎయిర్‌పోర్టు రూట్లలో నడిచే పుష్పక్ బస్సులో ఏకంగా రూ. 100 పెంచింది

2 లో




# టికెట్ కోసం ట్రయాంగిల్ ఫైట్

- రామగుండం బీఆర్ఎస్‌లో గ్రూపు పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి
- మాజీ ఎమ్మెల్యే మళ్లీ తానే అభ్యర్థినని ఫుల్ హోప్స్‌తో ఉంటే
- ఇద్దరు నేతలు టికెట్ రేసులోకి రావడంలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి
- మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు కోరుకంటి చందర్ కనుసన్నల్లోనే రామగుండం బీఆర్ఎస్
- సీనియర్ నేత కౌశిక్ హరి తనకంటూ క్యాడర్‌ను తయారు చేసుకుంతున్నారు
- కొత్తగా బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ నాయకుడు హరీష్ రెడ్డి ఎంట్రీ ఇచ్చారు
- హరీష్ రెడ్డి కేటీఆర్‌కు సన్నిహితుడు కావడమే ఆశావహులకు ఆందోళన

2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం
02.08.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com






# ఓనమాలు రానోళ్లు జర్నలిస్టులు అవుతుండ్రు

- సీఎం రేవంత్ రెడ్డి తాజాగా జర్నలిస్టులపైన సంచలన వ్యాఖ్యలు
- హైదరాబాద్లో ఓ దినపత్రిక పదవ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు
- ప్రస్తుతం మారుతున్న జర్నలిజం పోకడల పైన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు
- గతంలో జర్నలిస్టులకు అన్ని రంగాల పైన పట్టు ఉండేదన్నారు
- ప్రస్తుత మీడియాలో వింత పోకడలు వచ్చాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు
- తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాజకీయ పత్రికలు కొన్ని పని చేస్తున్నాయి
- జర్నలిస్టు అనే పదానికి అర్థం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు



**జర్నలిస్ట్ అన్న పదానికి అర్థం లేకుండా పోతుంది: సీఎం రేవంత్...**

గతంలో తమ భావజాలాన్ని ప్రజలకు వివరించేందుకు పత్రికలను నడిపేవారని, కానీ ఈ రోజుల్లో రాజకీయ పార్టీల పత్రికలు వింత పోకడలతో వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ సంపాదనను కాపాడుకోవడానికి, తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాజకీయ పత్రికలు కొన్ని పని చేస్తున్నాయని రేవంత్ రెడ్డి తెలిపారు. దీంతో జర్నలిస్టు అనే పదానికి అర్థం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**జర్నలిస్ట్ అన్న పదానికి అర్థం లేకుండా పోతుంది: సీఎం రేవంత్...**

గతంలో తమ భావజాలాన్ని ప్రజలకు వివరించేందుకు పత్రికలను నడిపేవారని, కానీ ఈ రోజుల్లో రాజకీయ పార్టీల పత్రికలు వింత పోకడలతో వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ సంపాదనను కాపాడుకోవడానికి, తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాజకీయ పత్రికలు కొన్ని పని చేస్తున్నాయని రేవంత్ రెడ్డి తెలిపారు. దీంతో జర్నలిస్టు అనే పదానికి అర్థం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**జర్నలిజం ముసుగులో కొన్ని రాజకీయ పార్టీల పత్రికలు వింత పోకడలు...**

ప్రస్తుతం జర్నలిజంలో వచ్చిన వింత పోకడలకు తోడు వాటికి రాజకీయ పార్టీలు కూడా తోడు అయ్యాయని, చివరకు వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిజం ముసుగులో ఉన్న కొందరు కొన్ని రాజకీయ పార్టీల పత్రికల కోసం పని చేస్తున్న తీరును ప్రజలు నిశితంగా గమనించాలని ఆయన అన్నారు. నిజమైన జర్నలిస్టులు సెమినార్లు నిర్వహించి జర్నలిస్ట్ అనే పదానికి అర్థం చెప్పాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.

**ఈరోజుల్లో ఎవరు పడితే వాడే జర్నలిస్టు...**

గతంలో ప్రెస్మీట్ లు నిర్వహించినప్పుడు తాము చాలా జాగ్రత్తగా మాట్లాడే వాళ్ళమని, సదరు సబ్జెక్టుపై జర్నలిస్టుల నుంచి వివరాలు తీసుకునే వాళ్ళమని గుర్తు చేశారు. ఈరోజు అటువంటి వ్యవస్థ లేదన్నారు. ఈరోజుల్లో ఎవరు పడితే వాడే జర్నలిస్టు అని చెప్పుకుంటున్నాడు అని మండిపడిన రేవంత్ రెడ్డి, అఆ, ఇ ఈ లు రానోడు కూడా జర్నలిస్ట్ అని చెప్పుకుంటూ ఇంటి పేరు లెక్క తోక తగిలించుకుంటున్నారు అని మండిపడ్డారు.

**ఫేక్ జర్నలిస్టులకు వేరు చెయ్యాలి**

అలాంటి ఫేక్ జర్నలిస్టులను వేరు చేయాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని నిజమైన జర్నలిస్టులు అందరూ గుర్తించి ఫేక్ జర్నలిస్టులకు చెక్ పెట్టాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ఇక స్వాతంత్ర పోరాటంలో దేశ ప్రజలను ఏ కవి తాటి పైకి తీసుకురావడానికి నడు పత్రికలు ఉపయోగ పడ్డాయని, కానీ ప్రస్తుతం ఆయా మీడియా సంస్థలు తమ విశ్వసనీయతను కోల్పోతున్నాయి అని, అటువంటి పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి ముహూర్తం ఖరారు

- తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికీ శుభవార్త
- డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీని శ్రావణ మాసంలో ప్రారంభిస్తామనిమంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు
- సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు
- అర్హులైన ప్రతి కుటుంబానికీ సొంతింటి కలను నెరవేర్చే దిశగా అడుగులు
- ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ
- కంటోన్మెంట్ నియోజకవర్గంలోనే 1,150 కొత్త రేషన్ కార్డులు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికీ శుభవార్త. డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీని శ్రావణ మాసంలో ప్రారంభిస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. శుక్రవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ప్రజాపాలన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ.. అర్హులైన ప్రతి కుటుంబానికీ సొంతింటి కలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

**రేషన్ కార్డుల పంపిణీ..**

గత దశాబ్దకాలంగా రాష్ట్రంలో రేషన్ కార్డులు, ముఖ్యంగా కొత్త రేషన్ కార్డులు పొందలేని పరిస్థితి ఉండేదని, ఎంతో మంది అర్హులు ఈ సేవలకు దూరమయ్యారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కొత్తగా పెళ్లయిన వారికి, ఇంట్లో పుట్టిన పిల్లలకు రేషన్ కార్డుల్లో పేర్లు నమోదు చేయలేని పరిస్థితులు ఉండేవని, దీంతో ప్రజలు అనేక అవస్థలు పడ్డారని ఆయన గుర్తు చేశారు. అయితే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీని చేపట్టిందని మంత్రి తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పుడైనా మీ సేవా కేంద్రంలో కొత్త సభ్యులను యాడ్ చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో హుజురాబాద్, నాగార్జునసాగర్ లాంటి ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రేషన్ కార్డులు వచ్చేవని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులు అందజేయడమే కాకుండా, వాటి ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుండటంతో ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరుస్తోందని మంత్రి అన్నారు. గత నెలల్లో రైతు భరోసా పథకం కింద పంట సాయం అందిందని, ఇందిరమ్మ ఇళ్ల పండగ కూడా జరిగిందని గుర్తు చేశారు. ఇప్పుడు శ్రావణ మాసంలో రేషన్ కార్డులు, ఆ వెంటనే డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గతంలో దొడ్డు బియ్యం తినలేక తిరిగి అమ్ముకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం తీసుకొని హాయిగా భోజనం చేస్తున్నారని చెప్పారు. పెద్దలకు, ధనవంతులకు మాత్రమే పరిమితమైన సన్న బియ్యం ఇప్పుడు పేదలకూ అందుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో.. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని.. ఎక్కడ ఉపాధి ఉంటే అక్కడే ఇల్లు ఉండాలనేది తమ ప్రభుత్వ పాలసీ అని మంత్రి స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోనే 1,150 కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని.. 4,220 మంది కొత్త పేర్లు నమోదు అయ్యాయని మంత్రి తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 33,971 నుంచి 35,121కి పెరిగిందని, లబ్ధిదారుల సంఖ్య 1,11,162 నుంచి 1,19,080కి చేరిందని గణాంకాలతో వివరించారు. ఇంకా 4,664 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కలెక్టర్ దాసరి హరిచందన తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు వరుస షాక్‌లు

ఈ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేసినా లాభం లేకుండా పోయింది. బస్ పాస్ ఛార్జీల పెంపు నిర్ణయంపై ఆర్టీసీ వెనక్కి తగ్గలేదు. ఇదిలా ఉండగానే తాజాగా మరోసారి ఛార్జీల పెంపు నిర్ణయంతో వార్తల్లో నిలిచింది ఆర్టీసీ.

పుష్పక్ బస్సుల్లో ప్రయాణించే వారికి టీజీఎస్ఆర్టీసీ భారీ షాక్ ఇచ్చింది. వీటిల్లో ప్రయాణించే వారి వద్ద నుంచి రాత్రిపూట రూ. 100, పగటి పూట రూ. 50 ఛార్జీలు పెంచి ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్నట్లు తెలుస్తోంది. పుష్పక్ బస్సుల్లో సామాన్యులు ప్రయాణించారు. ఇవి నగరంలో పలు ప్రాంతాల నుంచి విమానాశ్రయానికి ప్రయాణికులను చేర వేస్తాయి. అయితే తాజాగా ఈ పుష్పక్ బస్సుల్లో ఛార్జీలు పెంచడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే తెలంగాణ ఆర్టీసీ.. బస్ పాసుల ధరతో పాటు 24 టికెట్ ఛార్జీలు పెంచి ప్రయాణికులకు భారీ షాకిచ్చింది. ఇదిలా ఉండగా.. తాజాగా ఎయిర్‌పోర్టు రూట్లలో నడిచే పుష్పక్ బస్సులో ఏకంగా రూ. 100 పెంచి.. ప్రయాణికులను నిలువుదోపిడి చేస్తుంది. అది కూడా పగటి వేళ ఒక రకంగా.. రాత్రి పూట ఒకరకంగా ఛార్జీలు వసూలు చేస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు.

పుష్పక్ బస్సుల్లో ప్రయాణించే వారి వద్ద ఉదయం 6 నుంచి రాత్రి 9.55 గంటల వరకు రూ.350 ఛార్జీ వసూలు చేస్తున్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు పుష్పక్ బస్సుల్లో ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లేఒక్కో ప్రయాణికుడికి రూ. 450 ఛార్జీ వసూలు చేస్తున్నారు. పైగా ఈ పెంపు గురించి ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే ఆర్టీసీ బస్ ఛార్జీలను పెంచుతోందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉంటే ప్రయాణికులను ఆకర్షించడం కోసం టీజీఎస్ఆర్టీసీ పలు రూట్లలో టికెట్ ధరలపై డిస్కౌంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నుంచి బెంగళూరు, విజయవాడ మార్గాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. భాగ్యనగరం నుంచి విజయవాడ, బెంగళూరు రూట్లలో వెళ్లే బస్సు టికెట్లపై భారీ డిస్కౌంట్ ప్రకటించింది.



# టికెట్ కోసం ట్రయాంగిల్ ఫైట్

- రామగుండం బీఆర్ఎస్‌లో గ్రూపు పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి
- మాజీ ఎమ్మెల్యే మళ్లీ తానే అభ్యర్థినని ఫుల్ హోప్స్‌తో ఉంటే
- ఇద్దరు నేతలు టికెట్ రేసులోకి రావడంలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి
- మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు కోరుకంటి చందర్ కనుసన్నల్లోనే రామగుండం బీఆర్ఎస్
- సీనియర్ నేత కౌశిక్ హరి తనకంటూ క్యాడర్‌ను తయారు చేసుకుంటున్నారు
- కొత్తగా బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ నాయకుడు హరీష్ రెడ్డి ఎంట్రీ ఇచ్చారు
- హరీష్ రెడ్డి కేటీఆర్‌కు సన్నిహితుడు కావడమే ఆశావహులకు ఆందోళన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రామగుండం బీఆర్ఎస్‌లో గ్రూపు పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. మాజీ ఎమ్మెల్యే మళ్లీ తానే అభ్యర్థినని ఫుల్ హోప్స్‌తో ఉంటే..ఇద్దరు నేతలు టికెట్ రేసులోకి రావడంలో నియోజకవర్గ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు కోరుకంటి చందర్ కనుసన్నల్లోనే రామగుండం బీఆర్ఎస్ వ్యవహారాలు నడిచాయి. ఇప్పుడు సీనియర్ నేత కౌశిక్ హరి తనకంటూ క్యాడర్‌ను తయారు చేసుకుంటూ..వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి తీరుతానంటున్నారు.

చందర్‌ను కాదని, కౌశిక్ హరికి టికెట్ ఇవ్వకపోవచ్చన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలోనే బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ నాయకుడు హరీష్ రెడ్డి ఎంట్రీ ఇచ్చారు. దీంతో డోంట్ వర్రీ అనుకున్న వారిలో ఇప్పుడు అసలు వర్రీ మొదలైందట. హరీష్ రెడ్డి కేటీఆర్‌కు సన్నిహితుడు కావడమే ఆశావహులకు ఆందోళన కలిగిస్తోందట. హరీష్‌రెడ్డి అధికార పార్టీపై సోషల్ మీడియాలో తన గళాన్ని వినిపించడంతో పాటుగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో %ఎఎ=% స్వచ్ఛంద సంస్థ పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

కేటీఆర్ సపోర్ట్‌తో పాటుగా%రొ%ప్రత్యర్థిన విమర్శించే వాగ్ధాటి, ఆర్థికంగా బలంగా ఉండటంతో పాటుగా క్యాడర్‌ను మెయింటెన్ చేస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ తరుపున హరీష్ రెడ్డి పోటిలోకి దిగుతారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతుంది. హరీష్‌రెడ్డి కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ ముఖ్యనేతలను కలుస్తుండటంతో..ఇదంతా ముందస్తు ప్లాన్‌గానే భావిస్తున్నారు. ఈ పరిణామాలను అంచనా వేసిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పట్టు సడలకుండా పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారట. పార్టీ క్యాడర్‌లో జోష్ నింపుతూనే, వారిని కలుపుకుంటూ తన వెంట నడుచుకునేలా చేస్తున్నారట.

**వీరి మధ్య ఓ రేంజ్‌లో ఫైట్**

ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో చందర్ వర్గీయులకు, హరీష్ రెడ్డి ఫాలోవర్స్ మధ్య ఓ రేంజ్‌లో ఫైట్ జరుగుతుంది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య జరగాల్సిన సోషల్ మీడియా వార్..విత్ ఇన్ బీఆర్ఎస్ పార్టీలోనే హీటెక్కిస్తోంది. ఒకరిపై ఒకరు విమర్శల దాడి చేసుకుంటూ రచ్చకెక్కుతున్నారు. ఓ వైపు కౌశిర్ హరి, మరోవైపు హరీష్ రెడ్డి ఇద్దరికి చెక్ పెట్టేలా చందర్ జనాల్లో తిరుగుతూ, క్యాడర్‌తో మరింతగా సఖ్యతతో ఉండే ప్రయత్నం చేస్తున్నారు. చందర్ బీసీ సామాజిక వర్గం కావడం, కేసీఆర్, కేటీఆర్ ఆశీస్సులు ఉండటంతో తన టికెట్‌కు ఢోకా ఉండదననే ధీమాలో ఉన్నారు.

ముగ్గురు నేతలు..మూడు వర్గాలు. అందరూ అధిష్టానం పెద్దలకు సన్నిహితులే. ఓ నేత మాజీ ఎమ్మెల్యే. మరో నేత కేటీఆర్‌కు సన్నిహితుడు. పైగా యూఎస్ రిటర్న్. ఇంకో నేత తెల్లారు లేస్తే పార్టీ తరఫున మీడియా డిస్కషన్స్‌లో గళం వినిపిస్తారు. దీంతో ఆ ముగ్గురి లీడర్లలో ఎవరి వెంట నడవాలో క్యాడర్‌కు అర్థం కావడం లేదట. అధిష్టానం ఓ క్లారిటీ ఇస్తే కన్ఫ్యూజన్ ఉండదని క్యాడర్ మథన పడుతున్నారట. రామగుండం బీఆర్ఎస్‌లో ముగ్గురు లీడర్ల కోల్డ్‌వార్‌కు అధిష్టానం సెక్ పెడితే తప్ప..ఈ రచ్చ ఆగేలా లేదంటున్నారు. వచ్చే ఎన్నికల్లో రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగెదెవరో.? రాజీ పడేదెవరో.? చూడాలి మరి.



# గొర్రెల పంపిణీ పథకం.. రూ.1,000 కోట్ల పైగా అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఈ కేసు మనీలాండరింగ్ కోణంలో విచారించిన ఈడీ అధికారులు, హైదరాబాద్‌లోని 8 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.

**ఈడీ దర్యాప్తులో షాకింగ్ వివరాలు..**

ఈడీ అధికారులు గత ప్రభుత్వంలోని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) గా ఉన్న జి. కల్యాణ్ కుమార్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అక్రమాలకు సంబంధించిన కీలక ఆధారాలను సేకరించినట్లు ఈడీ ప్రకటించింది.

కల్యాణ్ కుమార్ ఇంట్లో 200కు పైగా బ్యాంకు ఖాతాలకు చెందిన పాస్ బుక్‌లు, చెక్ బుక్‌లు, డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే.. 31 మొబైల్ ఫోన్లు, 20 సిమ్ కార్డులను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ బ్యాంక్ ఖాతాలను ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌లో కూడా వాడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

లబ్ధిదారులకు అందాల్సిన నిధులను ప్రైవేటు వ్యక్తులు తమ సొంత ఖాతాల్లోకి మళ్లించుకున్నారని ఈడీ ప్రకటించింది. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగకుండానే డబ్బులు స్వాహా చేసినట్లు తేలింది. వివిధ ప్రభుత్వ అధికారులకు ముడుపుల రూపంలో అక్రమ చెల్లింపులు జరిగినట్లు సూచించే పత్రాలు కూడా లభ్యమయ్యాయి.

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక కూడా గొర్రెల పంపిణీలో కుంభకోణం జరిగినట్లు గుర్తించింది. మార్చి 2021తో ముగిసిన కాలానికి సంబంధించిన కాగ్ ఆడిట్‌లో పథకం అమలులో అనేక అవకతవకలు వెల్లడయ్యాయి. లబ్ధిదారుల వివరాలను సరిగ్గా నిర్వహించకపోవడం, రవాణా ఇన్వాయిస్ రికార్డులు అసంపూర్ణంగా ఉండటం, నకిలీ వాహన నంబర్లతో కూడిన ఇన్వాయిస్‌కు చెల్లింపులు చేయడం వంటివి గుర్తించారు. చనిపోయిన లేదా ఉనికిలో లేని వ్యక్తుల పేరుతో కూడా గొర్రెల యూనిట్లను కేటాయించినట్లు తేలింది.

గత ప్రభుత్వం 2017లో గొర్రెల పంపిణీ పథకాన్ని మొదలుపెట్టింది. రెండు విడతలుగా సుమారు 4.25 లక్షల యూనిట్లను పంపిణీ చేసినట్లు చూపించి, ఇందుకోసం దాదాపు 4 వేల కోట్ల రూపాయలు మంజూరు చేశారు. అయితే.. కొన్ని యూనిట్లనే పంపిణీ చేసి, ఎక్కువ కొన్నట్లు చూపించడం ద్వారా భారీ అక్రమాలకు పాల్పడ్డారు.

ఈ కేసులో అక్రమాలు జరిగాయంటూ గతంలోనే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కేసు నమోదు చేసి అప్పట్లోనే 17 మందిని అరెస్టు చేశారు. ఏసీబీ కేసు ఆధారంగా.. మనీలాండరింగ్ కోణంలో గతేడాది జూన్‌లో ఈడీ ఈసీఐఆర్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్) నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ కుంభకోణంలో ఎవరి పాత్ర ఎంత, ఇంకా ఎంతమంది అక్రమాలకు పాల్పడ్డారనే విషయంపై దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ కేసు మరింత మంది ఉన్నతాధికారుల మెడకు చుట్టుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## జన హిత పాదయాత్ర రూట్‌ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**ఆర్మూర్,విశాలభారతి:**
ఆర్మూర్ నియోజకవర్గంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కొనసాగించనున్న పాదయాత్ర రూట్ ను శుక్రవారం ఎమ్మెల్సీ రాష్ట్ర బల్మూరి వెంకట్ , జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి , నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి , మారా చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ పాదయాత్ర ఆర్మూర్ నియోజకవర్గంలో ఆలూరు గ్రామంలో మొదలై గగ్గుపల్లి,ఇస్సాపల్లి, సుభాష్ నగర్, ఆర్మూర్ పట్టణంలోని ఆలూరు రోడ్డు కాశి హనుమాన్ వీధి, జెండా గల్లి, గోల్ బంగ్లా మీదుగా పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ లో బహిరంగ సభ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏఎంసి చైర్మన్ సాయి బాబా గౌడ్ , పండిత్ పవన్ , మాజి వైస్ చైర్మన్ లింగ గౌడ్ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జీవన్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్ , రవికాంత్ రెడ్డి ,ముక్కెర విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## సౌత్ జోన్ అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన విద్యార్థులు

**ఆర్మూర్, విశాలభారతి:**
నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియషన్ అధ్వర్యంలో జూలై 29,30 తేదీలలో నిర్వహించిన సౌత్ జోన్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ 2025 పోటీలలో నందిపేట్ మండల కేంద్రంలో గల ఉజ్వల హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో పలు విభాగాలు మెడల్స్ సాధించి సత్తా చాటారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులు అండర్ ఎనిమిదవ విభాగంలో బి హర్షిత 60 ఏం లో గోల్డ్ మెడల్, శ్రీమన్య స్టాండింగ్ జంప్ లో గోల్డ్ మెడల్, కార్తీక్ 60 ఏం లో సిల్వర్ మెడల్
అండర్ 10వ విభాగంలో కే హర్షిని 60ఎంలో గోల్డ్ మేడల్ స్టాండింగ్ జంప్ లో సిల్వర్ మెడల్, అండర్ 12 విభాగంలో సిహెచ్ హర్షిని లాంగ్ జంప్ లో సిల్వర్ మెడల్, సిక్స్టీఎంలో బ్రాంజ్ మెడల్ అండర్ 16 విభాగంలో అబ్దుల్ గఫార్ జ్వలిన్ త్రో లో గోల్డ్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులు ఆగస్టు 2 3 తేదీలలో హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననున్నారు. ఓరల్ ఛాంపియన్షిప్ ను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ రాజా గౌడ్ కప్ అందించారు. పాఠశాల కరస్పాండెంట్ గోజూరి అరుణ్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు వికాస్, నవీన్ లను అభినందించారు.



## డీఎస్సి 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
డీఎస్సి 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్, వర్తింపచేయాలనీ హై కోర్టు తీర్పునివ్వడంతో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లకుమల్ల కిరణ్ కుమార్, జహీర్ ఆజాద్ హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై టీఎస్ యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలియజేశారు. దశల వారి పోరాటాల్లో భాగంగానే ప్రస్తుతం పదోన్నతుల షెడ్యూల్ వచ్చిందని, ప్రభుత్వం మానిఫెస్టోలో చెప్పిన విధంగా 2004 తర్వాత నియామకం పొందిన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని, అలాగే ఈ పదోన్నతుల షెడ్యూల్లోనే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు పదివేల పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆగస్టు 5న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నానుడీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై స్కూల్ పిల్లలకు అవగాహన

**దేవరప్పుల, విశాలభారతి:**
మండలం సింగరాజుపల్లి గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులకు మండల వైద్య అధికారి డాక్టర్ రవితేజ పాల్గొని సీజనల్ వ్యాధుల పట్ల వ్యక్తిగత శుభ్రత, మరియు వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణలో భాగంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలు చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, పాటించాలని, ప్రతి ఒక్కరు మీ ఇంటి పరిసర ప్రాంతాలలో మీరు నిలవకుండా చూడాలని, విద్యార్థిని విద్యార్థులకు సూచనలిచ్చారు. ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనం నము పరిశీలించి, వంట చేసే వారికి భోజనాన్ని నాణ్యతగా పరిశుభ్రంగా తయారు చేయాలని సూచించారు. తగనంతరం అమ్మాయిలకు అబ్బాయిలకు వేర్వేరుగా హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దయామని ఎమ్ఎల్ఎచ్ పి జెస్సిక, ఇన్చార్జి హెచ్ఎం నిరంజని, ఉపాధ్యాయులు ఎల్లయ్య, హెల్త్ అసిస్టెంట్ సుజన, రామకృష్ణ, ఆశాలు శారద, దాసగాని పద్మ, యాదలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటల జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌కు ఘన సన్మానం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
ఆర్టికల్చర్ రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ గా సురేష్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యాచారం మండలంలోని గడ్డమల్లయ్య గూడ మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్ లో ఆయన మరిన్ని బాధ్యతలు చేపట్టాలని ఆశిస్తున్నానని చెప్పారు. ఆర్టికల్చర్ తో రైతులకు ఎంతో లబ్ది చేకూరేలా ఆయన కృషి చేస్తారని అన్నారు.



# రేషన్ కార్డు ఆత్మగౌరవ పత్రం

**ఎల్బీనగర్, విశాలభారతి:**
ఎల్బీనగర్ నియోజక వర్గం కర్మంజ్‌పత్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్‌లో శుక్రవారం జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై కార్డులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల జీవితాలను మార్చాలంటే, గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వాలని కూడా అనుకోలేదని అన్నారు. ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా, వివిధ సంక్షేమ పథకాల అమలులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికీ 6 కిలోల బియ్యం అందిస్తోందని ఆయన అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసినప్పటికీ, అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ప్రతి ఇంటికి బియ్యం అందించే కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకుంటోందని అన్నారు. గత ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలనలో, ప్రాంతాలు మారిన వారి పేర్లను రేషన్ కార్డుల నుండి తొలగించినప్పుడు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు ప్రజలు తమ కొడుకులు, కొడుకుల పిల్లలను కూడా రేషన్ కార్డులలో నమోదు చేస్తున్నామని చెబుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రి వివరించారు. ఆరు హామీలకు సంబంధించి ఇప్పటికే ఉచిత బస్సులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మిగిలిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పురోగతికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో రూ. 10,000 కోట్లు కేటాయించిందని, ఎల్బీ నగర్ నియోజక వర్గంలో మురుగు నీటి వ్యవస్థలు, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా 200 కోట్లు కేటాయించిందని వివరించారు. నగరాన్ని నాలుగు దిశలకూ సులభంగా చేరుకోవడానికి ప్రభుత్వం ఆర్టీసీ బస్సు, మెట్రో రైలు సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటోందని, మెట్రో రైలుకు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంలోని సంబంధిత శాఖ మంత్రిని పదేపదే కోరినప్పటికీ నిధులు మంజూరు కాకపోవడం దురదృష్టకరమని మంత్రి అన్నారు. జిల్లా కేంద్రాలకు సులభంగా, సురక్షితంగా చేరుకోవడానికి ఔటర్ రింగ్ రోడ్డు నుండి ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, రెండేళ్లలో పూర్తి చేయబోతున్నామని మంత్రి వివరించారు. కాంగ్రెస్ హయాంలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం తోపాటు, రాష్ట్ర ప్రభుత్వం జంట నగరాలకు కృష్ణా, మంజీరా నదుల నుండి నీటిని తీసుకు వచ్చిందని, పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క చుక్క నీటిని కూడా తీసుకు రాలేదని ఆయన అన్నారు. గోదావరి జలాలను పూర్తి స్థాయిలో తీసుకురావడానికి ప్రస్తుతం కొత్త ప్రాజెక్టును చేపడతామని మంత్రి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోపు 65 వేల ఉద్యోగాలు సృష్టించామని, దీనితోపాటు రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకు వస్తున్నామని చెప్పారు. దీనివల్ల ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. అనంతరం జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పట్నం మహేందర్రెడ్డి, దయానంద్ గుప్తా, టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, ఆర్డీఓ రాజేశ్వర్రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి పారిజాత, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాక

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా యాచారం మండలానికి కేంద్ర గనుల,బొగ్గు శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి నేడు రానున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కిసాన్ సమ్మాన్ నిధి 20 విడుత నిధులను నేడు వారణాసి లో జరిగే కార్యక్రమంలో విడుదల చేయనున్నారు. ఇదే కార్యక్రమనికి కొనసాగింపుగా రంగారెడ్డి జిల్లా యాచారం రైతు వేదిక వద్ద ఉదయం 9 గంటలకు కిసాన్ సమ్మాన్ నిధి నిధులను కేంద్ర మంత్రి విడుదల చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
శంషాబాద్ కూరగాయ మార్కెట్లోని నల్లపోచమ్మ దేవాలయంలో శుక్రవారం సాయంత్రం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.
ఈ యొక్క బోనాల పండుగలో కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు, అడ్తి దారులు , కమీషన్ ఏజెంట్లతో పాటు రైతులు కలసి ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో బోనాలను అమ్మవారికి సమర్పిస్తారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలతో ఆనందంగా ఆడపడుచు తయారు చేసిన బోనాలను నెత్తిన పెట్టుకొని మార్కెట్ లోని వివిధ రోడ్లలో ఊరేగింపు నిర్వహించి దేవాలయంలోకి వెల్లి బోనాలను సమర్పించి నైవేద్యాన్ని అందిస్తారు. ఈ సందర్భంగా పలువురు మార్కెట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బోనాల పండుగ నిర్వహిస్తే అమ్మవారి ఆశీర్వాదంతో వ్యాపారం బాగా జరుగుతుందని అదేవిధంగా సమయానికి వర్షాలు కురిసి పంటలు సంవృద్ధిగా పండుతాయని అందుకే ప్రతి సంవత్సరం అమ్మవారికి బోనాలను సమర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుభాష్ రెడ్డి , జీవీ సంజీవరావు, కే. దేవేందర్, మేకల సిద్ధులు ఎం. రత్నం, ఆర్. మల్లేష్, డి. కుమార్. కే. సతీష్, జగ్గయ్య, సిద్ధేశ్వర్, బొబ్బిలి శ్రీనివాస్, అంజయ్య, మల్చలం సురేష్, బక్కరాజు స్నేహితులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రాష్ట్ర సదస్సులో పాల్గొన్న జడ్పిహెచ్ఎస్ చిన్నమడుర్ విద్యార్థినులు

**దేవరుప్పుల, విశాలభారతి:**
'లీడ్ గ్లోబల్ ఫౌండేషన్' తెలుగు మరియు ఆంగ్లంలో నివాసం యోగ్యమైన భూ వనరుల పరిరక్షణ అంశంపై నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలో దేవరుప్పుల మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ చిన్నమడూర్ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. తెలుగు వ్యాసరచన లో బి. అంజలి మరియు ఆంగ్ల వ్యాసరచనలో శ్రీ శార్వరి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి, హన్మకొండ ఫాతిమా నగర్ లోని బాల వికాసలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొని సర్టిఫికెట్లు పొందారు. తమ ప్రతిభతో, సాధనతో జిల్లాలో ఉత్తమంగా నిలిచిన విద్యార్థినులను, అందుకు సహకరించిన వారి తల్లిదండ్రుల ను, విద్యార్థినులను ఈ పోటీకి సంసిద్ధం చేసిన తరగతి ఉపాధ్యాయురాలు ఐ. అరుణోదయ కుమారిని, విద్యార్థి నులను రాష్ట్ర సదస్సుకు తీసుకొని వెళ్ళిన ఉపాధ్యాయురాలు ఆర్. సుమతిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.
మానవ జీవన మనుగడకు ఆధారమైన భూమిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ విషయాలపై భావిపౌరులైన విద్యార్థులకు ముఖ్యమై నది మరియు అవసరమై నదని ప్రధానోపాధ్యాయులు జి. కళావతి అన్నారు.

# ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానమును పున సమీక్షించాలి

**చౌటుప్పల్, విశాలభారతి:**
ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానమును పున సమీక్షించాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణ చేసుకోవచ్చంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజును విద్రోహ దినంగా పాటిస్తూ శుక్రవారం మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి ఆర్డీవో కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జీవో రాకముందు ఇచ్చిన అడ్మిషన్ నోటిఫికేషన్,ఉద్యోగ నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేయరాదని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. చౌటుప్పల్ మండలంలో రాజీవ్ యువ వికాసం పథకంలో మాలలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఎడ్ల లింగస్వామి,సంగం నరసింహ, జువ్వి రఘుపతి, దౌడీ యాదగిరి, ఆవుల గణేష్,తగరంవెంకటేశం, యనమల నాగరాజు,జువ్వి శివ,సాతిరి భానుచందర్, ఆవుల గణేష్,కట్ట శంకర్, మనే కుమార్, గోలి స్వామి, రమేష్ పాల్గొన్నారు.



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం
02.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**తొర్రూరు, విశాలభారతి:**
తొర్రూరు మండలంలోని మాటేడు గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ హాస్పిటల్ సహకారంతో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మహిళలకు చాలా రకాల అనారోగ్య సమస్యలు, క్యాన్సర్లు వస్తున్నాయని జాగ్రత్త పడాలన్నారు. ఆరోగ్యాన్ని అప్పుడప్పుడు పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. సుమారు 15 మందికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సరిత, డాక్టర్ భార్గవి, సుభాష్, క్రిష్ణ వేణి, రాజేష్, పాల్గొన్నారు.

# రైతుల ఆవిష్కరణలను బలమైన మేధో సంపత్తి



కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజి రెడ్డి

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రైతుల ఆవిష్కరణలను బలమైన మేధో సంపత్తి హక్కులతో కాపాడుకోవాల్సిన అవసరం ఉందని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజి రెడ్డి అన్నారు. రైతు ఆధారిత, సంస్థల ఆధారిత ఆవిష్కరణలను రక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. నెలకు కనీసం ఒక పేటెంట్ దాఖలు చేయాలని విశ్వవిద్యాలయం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులను కోరారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ, తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఐపిఆర్ విభాగం సంయుక్తంగా 'ఉద్యాన రంగంలో ఆవిష్కరణలు' మేదో సంపత్తి హక్కులపై శుక్రవారం రాజేంద్రనగర్ లోని కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ లో నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత ప్రభుత్వ పర్యావరణం, అడవులు, సైన్స్, టెక్నాలజీ విభాగం, తెలంగాణ ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ విభాగం ఆర్థికంగా మద్దతు ఇస్తున్నాయి. వర్సిటీ ఆధ్వర్యంలో బాలానగర్ సీతాఫలం, ఆర్మూర్ పసుపు భౌగోళిక గుర్తింపు రిజిస్ట్రేషన్ జరుగుతుందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి తెలిపారు "ఉద్యాన పురోగతి నైతిక రక్షణ లో మేధో సంపత్తి హక్కులు ప్రధాన పాత్ర వహిస్తాయి" అన్నారు. సైన్స్, చట్టం, సమాజ జ్ఞానాన్ని అనుసంధానించడానికి పేటెంట్లని మరింతగా ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలోని పరిశోధకులు, విద్యార్థుల పేటెంట్-యోగ్యమైన ఆవిష్కరణలకు ఆర్థిక సహాయాన్ని వర్సిటీ అందిస్తుందని ప్రకటించారు. 'ఆవిష్కరణలను రక్షించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది. దీనివల్ల రైతులకు సాధికారత లభిస్తుందని' అని డాక్టర్ రాజి రెడ్డి అన్నారు. ఐపీ రిజల్యూట్ గ్రూప్ లీగల్, ఐపీఆర్ హెడ్ శుభజిత్ సాహా పేటెంట్లు, భౌగోళిక సూచికలు, ఉద్యాన రంగంలో వాటి ప్రయోజనాలపై జాతీయ సదస్సులో కీలకోపన్యాసం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ అశ్విన్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మమత, నిరోషా, డాక్టర్ జన్ని, డాక్టర్ లావణ్య, ప్రొఫెసర్లు, పరిశోధన విద్యార్థులు, విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు.

## తుంగతుర్తి ఏపీఎంగా సరిపెల్లి అశోక్ కుమార్



**తుంగతుర్తి, విశాలభారతి:**
తుంగతుర్తి మండల సమైక్య ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న రాంబాబు జాజిరెడ్డిగూడెం మండలానికి బదులు పై వెళ్లడంతో ఆ స్థానంలో ఏపిఎంగా సరిపెల్లి అశోక్ కుమార్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు.

అశోక్ కుమార్ ఏపిఎం మాట్లాడుతూ తుంగతుర్తి మండలంలో మహిళా సంఘాల సభ్యులు ఏదైనా సమస్య వస్తే తమ వద్దకు తీసుకురావాలని సమస్య పరిష్కారం కృషి చేస్తానన్నారు సిబ్బంది కూడా విధి నిర్వహణలో సమయపాలన దిశగా ప్రతి ఒక్కరు రావాలని ఆయన సూచించారు.

## స్నాతకోత్సవానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం ముస్తాబు

### ఏర్పాట్లను పర్యవేక్షించిన ఉపకులపతి అల్దాస్ జానయ్య



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
స్నాతకోత్సవానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ముస్తాబయింది. 55వ స్నాతకోత్సవం ఆగస్టు 2న (శనివారం) నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆయన మీడియాతో మాట్లాడారు. విశ్వవిద్యాలయ కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అధ్యక్షత వహించే ఈ స్నాతకోత్సవానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐకార్) నూతన డైరెక్టర్ జనరల్, డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్ ముఖ్యఅతిథిగా హాజర కానున్నట్లు తెలిపారు. 2021- 22 సంవత్సరాల మధ్య విద్యనభ్యసించిన సుమారు 830 మంది విద్యార్థులకు పట్టాలు అందజేయనున్నట్లు జానయ్య తెలిపారు. ఇందులో 690 మంది యూజి, 54 మంది పి జి, పీహెచ్డీ విద్యార్థులున్నారని, సుమారు 30 మందికి బంగారు పతకాలు అందజేయనున్నట్లు తెలిపారు. రానున్న నవంబర్ లో 56,57 స్నాతకోత్సవాల్ని సంయుక్తంగా నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జానయ్య తెలిపారు. కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను ఆహ్వానించనున్నామని, ఈ సందర్భంగా భారీ కిసాన్ మేళాని నిర్వహించ డానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. నాల్గవ పెండింగ్ స్నాతకోత్సవం 2026 మార్చ్, ఏప్రిల్ లో నిర్వహిస్తామని జానయ్య తెలిపారు. మీడియా సమావేశం అనంతరం రిజిస్ట్రార్ జిఈ సి హెచ్ విద్యాసాగర్ తో కలిసి జానయ్య ఆడిటోరియంలో స్నాతకోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.

## ఆదివాసీ దినోత్సవానికి గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు



**మహబూబాబాద్, విశాలభారతి:**
ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లాలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ప్రదర్శనలు జరపాలని కోరుతూ ఈరోజు జిల్లా కేంద్రంలో గల సిపిఐ సిపిఎం న్యూడెమోక్రసీ ఆఫీసు లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం జరుపాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది, పేరుకి మాత్రం ఆదివాసీ దినోత్స వం జరుపాలని, ఆదివాసీలకు అన్నిరకాలుగా అండగా ఉంటున్నామని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు ఆదివాసీల హాక్కులకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ దేశానికి మూలవాసులైన ఆదివాసీల సాంప్రదాయాలు, సంస్కృతులు వేరుగా ఉంటాయి. వేల సంవత్సరాలుగా అడవులలో భయంకరమైన క్రూర మృగాల మధ్యన జీవనం సాగిస్తు కొండలలో, కోణలలో పోడు వ్యవసాయం చేసుకుంటూ అడవి బిడ్డలుగా జీవిస్తున్న ఆదివాసీలను అడవులనుండి వెళ్లగొట్టే కుట్రలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో 46రకాలకు పైగా ఖనిజ సంపదలు ఉన్నాయి,ఈ ఖనిజ సంపదను బడావ్యాపారాస్తులకు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం అడవులనుండి వెళ్ళగొట్టే కుట్రలు చేస్తుంది. అందులో భాగంగానే ఆదివాసీలకు అండగా ఉన్న విప్లవకారుల ను నక్సలైట్ల పేరుతో భూటకపు ఎన్ కౌంటర్ లో పాలక వర్గాలు కాల్చి చంపుతున్నారని అన్నారు. అందుకే ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, ఆదివాసీల హక్కుల రక్షణకై ఆదివాసీల ఐఖ్యంగా ఉద్యమించాలని, అందులో భాగంగానే ఆగస్టు 1నుండి 9వరకు జిల్లాలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ప్రదర్శనలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు %ాఖ%. మదార్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి, సట్ల యాకయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు బాలు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

### ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
ఎల్.బి.నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో హయత్ నగర్ డివిజన్ లోని శ్రీ మహాగాయత్రీ నగర్ కాలనీ ముద్దం పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బేడా బుడగ జంగం సభ్యులు దాదాపు 80 మంది చిన్న కోటయ్య అనుచరులు బి ఆర్ ఎస్ పార్టీలో చేరిక కావడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... ఎల్బీనగర్ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని చూసి తనతో కలిసి పనిచేయాలని దృఢ సంకల్పంతో పార్టీలో చేరడం జరుగుతుంది కావున తూర్పటి చిన్న కోటయ్యకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుంది అని అన్నారు. ఈరోజు పార్టీలో చేరిన వారంతా సభ్యత్వం తీసుకోవాలని సూచించారు, అకాల మరణం సంభవిస్తే 2 లక్షల రూపాయల బీమా సౌకర్యం పార్టీ కల్పిస్తుందని గుర్తు చేశారు. పార్టీలో చేరిక అయిన వారిలో ముఖ్యంగా తూర్పాటి చిన్న కోటయ్య, శ్రీనివాసులు, కోటయ్య, వెంకటేష్,యాదగిరి,సత్యనారాయణ,రామస్వామి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్,మల్లీశ్వరి,భాస్కర్ సాగర్,గుడాల మల్లేష్ రాజు నాయక్, బాలహెూని, శ్రీనివాస్ గౌడ్ తో పాటు సంఘం సభ్యులు తదితరులు నాయకులు పాల్గొన్నారు.





## భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ పాత గ్రామంలో రజక సంఘం భవన నిర్మాణమునకు నిధులు మంజూరు కావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత సిబ్బందితో రజక సంఘం సభ్యులతో కలసి స్థల పరిశీలన చైయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రజక సంఘం భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం జరిగిందని అతిత్వరలోనే నిర్మాణ పనులు కూడా ప్రారంభం కావడం జరుగుతుందని వారు రజక సంఘం సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, రజక సంగం సభ్యులు బండారి రవీందర్, బండారి స్వామి, బండారి మహేష్, బండారి నరేష్, ఎర్ర కుమార్, వేముల కుమార్, బండారి శ్రీధర్ తో పాటు రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జన్మదిన వేడుక

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఆ పార్టీ కార్యాలయంలో ఆయనతో కేక్ కట్ చేయించి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాలతో పూలదండలతో ఘనంగా సత్కరించారు.
అదేవిధంగా మైనార్టీ నాయకులు ఇబ్రహీం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాడూరి పరమేష్,చిన్నం బాలరాజు,టౌన్ యువత అధ్యక్షులు తోర్పునూరి నరసింహ, ఆరుట్ల లింగస్వామి, వలందాసు సతీష్,గజేంద్ర గారు,శంకర్ రెడ్డి,ముషీర్,ఢిల్లీ శంకర్ రెడ్డి,నలపరాజు రమేష్, తూర్పునూరి మల్లేష్ గౌడ్,చెవగోని మహేష్ గౌడ్,మెట్టు మహేశ్వర్ రెడ్డి,మలిగే బాలకృష్ణ,పిల్లలమర్రి సాయికుమార్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## విష్ణుపురి కాలనీలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

**మేడిపల్లి, విశాలభారతి:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ విష్ణుపురి కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి వద్ద ఈరోజు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి భూమిపూజ కార్యక్రమం లో పాల్గొని, లబ్ధిదారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "ఇంకా ఇల్లు లేని అర్హులెవరైనా మిగిలి ఉంటే, వారు తప్పకుండా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేయాలి. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హునికి అందాలన్నదే మా సంకల్పం. ఈ ఇళ్ల ద్వారా పేదవారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రేఖ , విష్ణుపురి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అమర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మున్సిపల్ చైర్మన్

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని లింగారెడ్డిగూడెం శుభం ఫంక్షన్ హాల్లో వర్కాల పాండు కుమార్తె శ్రీమతి మహేశ్వరి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సర్వి నరసింహ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ బోడిగే బాలకృష్ణ గౌడ్,బత్తుల విప్లవ్ గౌడ్,వర్కాల రవి గౌడ్,గంగ రాములు తదితరులు పాల్గొన్నారు.




## అబ్దుల్లాపూర్మెట్ మండల కౌన్సిల్ కార్యవర్గ సమావేశం

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల కౌన్సిల్ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా అబ్దుల్లాపూర్మెట్ మండల ప్రధాన కార్యదర్శిగా అజ్మీర హరి సింగ్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండల కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం
02.08.2025
హైదరాబాద్

epaper.vishalabharati.com
www.vishalabharati.com



## జన హితం యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**విశాల భారతి - జహీరాబాద్:**
రాష్ట్ర ఎఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలోని అందోల్ నుండి జోగిపేట వరకు నిర్వహించిన కాంగ్రెస్ జన హిత పాదయాత్రలో భాగంగా రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా, జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి,రాష్ట్ర పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ సెట్కార్,రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి,జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ తన్వీర్,జహీరాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ పి.రామలింగా రెడ్డి,జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు ఎండి.ముల్తాని,జహీరాబాద్ మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి, కోహీర్ మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మల్లన్న పాటిల్, జహీరాబాద్ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ రాజు నాయక్,కోహీర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్,ఎస్సి సెల్ అధ్యక్షులు అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎక్కబాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షులు ఎండి.ముల్తాని మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చెర వేయాలని ఎఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,నిర్ణయం తీసుకోవడం చరిత్రామిక నిర్ణయం అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్టంలో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగరావేయడం ఏకైక లక్ష్యం అని ఆయన అన్నారు.కావున కాంగ్రెస్ నాయకులు అందరు ఏకం అయ్యి ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ ఇంచార్జ్, లు ఎంపీ, ఎమ్మెల్యే లు అందుబాటులో ఉండాలని కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.

## జన హితం యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్రంలో పరిగి నియోజకవర్గంలో జనహిత పాదయాత్ర.. శ్రమదానం.. కార్యక్రమాన్ని ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రెండవ రోజు జరుగుతున్న కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సారథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలతో భారీ ఎత్తున బయలుదేరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మార్కెట్ కమిటీ సభ్యులు, దేవాలయాల ఛైర్మన్స్, డైరెక్టర్లు, మండల కమిటీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## జన హితం యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**కీసర,విశాలభారతి :**
కీసర ప్రధాన కూడలి రాత్రి అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం సైబర్ నేరాలపై యువతకు అవగాహన కల్పిస్తున్న కీసర సి ఐ ఆంజనేయులు.ఇటీవల కొత్తగా వచ్చిన కీసర సి ఐ అప్పుడే విధి నిర్వహణలో బాగంగా సైబర్ నేరాలపై యువతకు అవగాహన కల్పించారు.ఈ సంధర్బంగా సి ఐ ఆంజనేయులు మాట్లాడుతూ యువత చాలా వరకు బేటింగ్ కు అలవాటు పడి చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని గుర్తుచేశారు.అలాగే సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ కాల్స్,ఫేక్ మెసేజ్స్ కి కూడా స్పందించొద్దు అని తెలిపారు.కీసర చుట్టు పక్కల చాలా ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి విద్యార్థులు కూడా చాలా వరకు మత్తు వ్యసనాలకు అలవాటు పడుతున్నారు.మీకు ఎక్కడైనా మత్తు పదార్థాలు అమ్ముతున్నారు అని సమాచారం తెలిస్తే మాకు తెలియచేయండి సమాచారం ఇచ్చిన వ్యక్తుల విషయాలు గోప్యంగా ఉంచుతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ ఎస్ ఐ వెంకటేష్,ఎస్ ఐ లక్ష్మణ్ యువత తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో లూనావత్ కృష్ణ నాయక్ దంపతులు



**మహబూబాబాద్, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా రామన్నపేట కాలనీలో ఆగస్టు 1న భూక్యా కార్తికేయ తొలి పుట్టినరోజు వేడుకలు ఎంతో హర్షాతిరేకంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులతో పాటు, ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు లూనావత్ కృష్ణ నాయక్, ఆయన సతీమణి జ్యోతి దంపతులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్తికేయను ముద్దాడి ఆశీర్వదించిన లూనావత్ దంపతులు, బాలుడి భవిష్యత్తు గొప్పగా ఉండాలని ఆకాంక్షించారు. చిన్నారి ఎదుగుదల పట్ల అభినందనలు తెలుపుతూ, తల్లిదండ్రులైన మోహన్ నా దివ్య దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. వేడుకలో కేక్ కట్ కార్యక్రమం, భోజన విందు, ఆడపడుచుల పాటలతో సంబరాలు మిక్సయ్యాయి. ముఖ్య అతిథుల హాజరుతో వేడుక మరింత నిండు నూరుగా మారింది. లూనావత్ దంపతుల సాదాసీదా మనసు, చిన్నారిపై చూపిన ప్రేమ అందరికీ నచ్చింది. తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతూ.. "కార్తికేయ జీవితాంతం వీరి ఆశీస్సులతో ఎదగాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.

## డీజేఎఫ్ 5 వ మహా సభ పోస్టర్ ఆవిష్కరించిన ఎస్సై

**తిరుమలగిరి, విశాలభారతి:**
డిజేఎఫ్ 5 వ రాష్ట్ర మహాసభ పోస్టర్ ను తిరుమలగిరి మండలకేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై వెంకటేశ్వర్లు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి రహమాన్ అలీ, జిల్లా నాయకులు షేక్ చాంద్ పాషా, మండలాధ్యక్షులు నీర్మాల బాలకృష్ణ, ఉపాధ్యక్షులు పత్తెపురం విజయ్, కార్యదర్శి ఊడుగు సుధాకర్, గౌరవాధ్యక్షులు బాకీ శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వార్షికోత్సవం

- మధు ప్రవీణ్ కుమార్ అధ్యక్షుడిగా బాధ్యతలు
- సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న రోటరీ క్లబ్
- యువ సభ్యుల ద్వారా చేపట్టనున్న మరిన్ని వినూత్న కార్యక్రమాలు




**కూకట్ పల్లి, విశాలభారతి:**
రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ 17వ వార్షికోత్సవ వేడుకలు సికింద్రాబాద్‌లోని హెూటల్ అమృత క్యాసెల్‌లో గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రోటరీ గవర్నర్ డా. రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ విశ్వనాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ కమిటీ బాధ్యతలు చేపట్టింది. మధు ప్రవీణ్ కుమార్ క్లబ్ అధ్యక్షుడిగా, రాహుల్ చౌహాన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీతో పాటు ఏడుగురు కొత్త సభ్యులు క్లబ్‌లో చేరారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా, క్లబ్ నూతన అధ్యక్షుడు మధు ప్రవీణ్ కుమార్, ఆయన బృందం ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రోటరీ గవర్నర్ డా. రాంప్రసాద్ మాట్లాడుతూ, రోటరీ క్లబ్ అనేది కేవలం ఒక సంఘం మాత్రమే కాదు, అది సేవా మూర్తుల సమాహారం అన్నారు. కొత్త కమిటీ మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని నమ్మకం ఉందని అన్నారు. అసిస్టెంట్ గవర్నర్ విశ్వనాథ్ మాట్లాడుతూ...సమాజ మార్పులో ప్రతి సభ్యుడి పాత్ర కీలకం అన్నారు. యువ సభ్యుల ద్వారా మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపట్టాలి అని పిలుపునిచ్చారు.
క్లబ్ డైరెక్టర్ శ్యామ్ గత 17 సంవత్సరాలుగా సంఘానికి అందిస్తున్న అంకితభావ సేవలను సభ సభ్యులు ఈ సందర్భంగా ప్రశంసించారు. భవిష్యత్తులో విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి విభాగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని డైరెక్టర్లు స్పష్టం చేశారు. హిమాయత్ నగర్ శాఖ సేవా మార్గంలో దృఢంగా ముందుకు సాగుతూ, భవిష్యత్‌లో మరిన్ని మానవతా కార్యక్రమాల ద్వారా సమాజసేవలో ఆదర్శంగా నిలవనుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో క్లబ్ గౌరవ సభ్యులు టి. ఆనంద్, రాకేష్ అల్లాపూర్, మెహర్, మనీష్, డా. స్రవంతి, విక్రమ్, సుధ, సుభశ్రీ, అనిల్ మాలో, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం

**బాక్స్ డ్రైన్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలు తొలగింపు**

**నాచారం, విశాలభారతి:**
మల్లాపూర్ డివిజన్ భవాని నగర్ కాలనీలో కొద్దిరోజుల ముందు లిగ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా వెలువడిన సమస్యలో ప్రధానసమస్యగా కాలనీ కమాన్ వద్దా రెండేళ్ల ముందు శంకుస్థాపన చేసిన బాక్స్ డ్రైన్ పనులు ఇంకా మొదలుకాకపోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బంది పడ్తున్న విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది,తద్వారా కార్యనిర్వాహక ఇంజనీర్ నాగేందర్ ని జులై 16న నెమలి అనిల్ బృందం కలిసి వినతి పత్రాన్ని అందచేసిన విషయం తెలిసిందే,వెంటనే స్పందించిన అధికారులు బాక్స్ డ్రైన్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించి పనులను ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఎలక్ట్రికల్ శ్రీ నాగరాజ్ ,భవాని నగర్ కాలనీ అడ్వైసర్ శ్రీమన్నారాయణ ,వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ ,నాయకులు నెమలి సురేష్ ,సురేష్ గౌడ్,పైళ్ల శ్రీనివాస్, సురేష్, పవన్, రంజిత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక పక్కన పంచాయతీ కార్యాలయం మాకొద్దు

- పాత భవనం ఉన్న ప్రదేశంలోనే నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయాలి
- చెన్నంపల్లి గ్రామస్తుల డిమాండ్



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
నూతన గ్రామపంచాయతీ కార్యాలయం స్మశాన వాటిక పక్కన ఏర్పాటు చేయడం తమకు ఇష్టం లేదని ప్రస్తుతం ఉన్న గ్రామపంచాయతీ ప్రదేశంలోనే నూతన పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయాలని అమన్గల్ మండలంలోని చెన్నంపల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసం కొంతమంది గ్రామానికి చివర్లో స్మశాన వాటిక ప్రక్కన గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటు కోసం ముగ్గు పోసారని వనులను నిలిపివేసి ప్రస్తుతమున్న ప్రదేశంలోనే పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యేను కోరుతున్నారు.
గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం గ్రామస్తుల నిర్ణయం తీసుకోకుండానే కొంతమంది ఏక అభిప్రాయంతో ఈ నిర్మాణానికి పూనుకున్నారని విమర్శించారు. ఉన్నత స్థాయి అధికారులు కల్పించుకొని తక్షణమే స్మశాన వాటిక పక్కన ఏర్పాటు చేస్తున్న భవన నిర్మాణం ఆపివేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో తామే భవన నిర్మాణ పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు.

## మైనర్లతో పని.. వారి జీవితాలతో ఆడుకున్నట్లే

- ఎక్కడైనా మైనర్లు పనిచేస్తే సమాచారం ఇవ్వండి
- మల్కాజిగిరి డివిజన్ ముస్కాన్ టీం సబ్ ఇనస్పెక్టర్ పుల్లారెడ్డి



**చర్లపల్లి, విశాలభారతి:**
మైనర్లతో పనిచేయించడం అంటే వారి జీవితాలతో ఆడుకున్నట్లేనని మల్కాజిగిరి డివిజన్ ముస్కాన్ టీం సబ్ ఇనస్పెక్టర్ పుల్లారెడ్డి అన్నారు. శుక్రవారం చర్లపల్లి పోలిస్టేషన్ పరిధిలో బాల కార్మిక వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు ఆదేశాలమేరకు రాచకొండ మానవ అక్రమ నిరోధకవిభాగం (ఏహెచ్టియూ), కుషాయిగూడ డివిజన్ ముస్కాన్ స్పెల్ టీం అధ్వర్యంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న టీకెఐఆర్ కంపెనీలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలకార్మిక వ్యవస్థ ను నిర్మూలిద్దాం, వారి విద్యా అభివృద్ధికి తోడ్పడుదాం అనే నినాదంతో కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగ మల్కాజిగిరి డివిజన్ ముస్కాన్ టీం సబ్ ఇనస్పెక్టర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ చైల్డ్ లేబర్ అంటే పిల్లలకు చట్టబద్ధమైన వయస్సు కంటే తక్కువ వయస్సులో పని చేయడం, చట్టబద్ధమైన వయస్సు కంటే తక్కువ వయస్సులో చేసే పని ఏదైనా చైల్డ్ లేబర్ నేరం అవుతుందన్నారు. సాధారణంగా 14 లేదా 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు పనిలో ఉంటే, అది చైల్డ్ లేబర్ ఆక్ట్ క్రింద నేరం అవుతుందని, చట్టవిరుద్ధంగా పిల్లలను పనిలో పెట్టుకోవడం, వారిచే పనులు చేయించడం వల్ల మానసిక, శారీరక రుగ్మతలకు లోనవుతారని, ఇది వారి ఆరోగ్యం, విద్య, వారి జీవితాలపై ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సహకరిస్తేనే బాలకార్మిక వ్యవస్థను సమూలముగా నిర్మూలించి, బాలల హక్కులను కాపాడటం, వారి భవిష్యత్తును పూలబాట వేయగలమన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ ఎన్జీఓ సిబ్బంది సిబ్బంది సతీష్, నిర్వాహకులు కాంతయ్య, రాపర్తి రఘు, ముస్కాన్ కుషాయిగూడ టీం సబ్ ఇన్సెక్టర్ పుల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్యామ్, కానిస్టేబుల్స్ డి. సతీష్, ఎల్లమ్మ, రజిత, జి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రై డేను తప్పక నిర్వహించాలి

**గద్వాల, విశాలభారతి:**
డ్రై డేను తప్పక నిర్వహించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సిద్దప్ప సూచించారు. శుక్రవారం మండల ప రిధిలోని జమ్మిచేడు ప్రాథమిక ఉప కేంద్రాన్ని ఆయన తనిఖీచేశారు. రికార్డులతో పాటు మందుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం డ్రై డేను నిర్వహించడం ద్వారా కీటక జని త వ్యాధులను దూరం చేయవచ్చని సూచించారు. గ్రామస్థులకు హెల్ద్ ఎడ్యుకేషన్ చేయాలని సూచించారు. చికున్‌గునియా, డెంగీ, మ లేరియా వంటి వ్యాధులపై అవగాహన పెంచాలని సూచించారు. వర్షాకాలంలో విషజ్వరాలు, డయేరియా వంటివి రాకుండా ప్రజలు పాటించాల్సిన నియమాలను వారికి వివరించాలని సిబ్బందికి తెలియజేశారు. ఇంటిలోపలిక దోమ లు రాకుండా నివారించే పద్ధతి, చుట్టుపక్కల పరిశుభ్రత, తాగేనీరు కాచి చల్లారిని తర్వాత తీసుకోవడం, ఇంటి ముందర, పక్కల నీరు నిల్వ ఉండకుండా సూసుకోవడం వంటి వాటిని ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రతీ రోజు ఫీవ ర్ సర్వే నిర్వహించాలని సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలని సూచించారు. ఆయనవెంట మెడిక ల్ ఆఫీసర్ కృష్ణవేణి, ఆరోగ్య విస్తరణ అధికారి రవిచందర్, ఎన్సీడీ జిల్లా సమన్వయకర్త శ్యాం సుందర్, ఏఎన్ఎం శోభారాణి పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.